


TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్



WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354



హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-248 పేజీలు:-4 శుక్రవారం 21-08-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM


## దక్షిణ కొరియాపై కిమ్ సోదరి మాటల దాడి.. అదే సమయంలో క్షిపణుల వర్షం

- అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాల కుదింపుపై కిమ్ యో జోంగ్ తీవ్ర వ్యాఖ్యలు
- ట్రంప్ నిర్ణయంతో దక్షిణ కొరియా ఇరకాటంలో పడిందని ఎద్దేవా
- గురువారం డజనుకు పైగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన ఉత్తర కొరియా
- దక్షిణ కొరియా అధ్యక్షుడివి ద్వంద్వ ప్రమాణాలని కిమ్ సోదరి విమర్శ
- ఎటువంటి దాడినైనా ఎదుర్కొనేందుకు సిద్ధమన్న దక్షిణ కొరియా సైన్యం



ఉత్తర కొరియా మరోసారి తన దూకుడును ప్రదర్శించింది. ఒకవైపు మాటలతో కవ్విస్తూనే, మరోవైపు క్షిపణులతో భయపెట్టే ప్రయత్నం చేసింది. అమెరికా, దక్షిణ కొరియాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'అల్చీ ఫ్రీడమ్ షీల్డ్' సైనిక విన్యాసాల తీవ్రతను తగ్గించడంపై ఉత్తర కొరియా అధినేత కిమ్ - మిగతా 2 లో

## అమెరికాది 'ఆర్థిక ఉగ్రవాదం': ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ ఘాటు స్పందన

- సొంత దేశం సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ట్రంప్ ప్రయత్నమని ఆరోపణ
- అమెరికా అప్పు 40 ట్రిలియన్ డాలర్లకు చేరిందన్న ఇరాన్ విదేశాంగ మంత్రి
- ఈ విధానాలు అమెరికా ఓటమికే దారితీస్తాయని వ్యాఖ్య



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఆర్థిక హెచ్చరికలపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. అమెరికా చర్యలను ఆర్థిక ఉగ్రవాదంగా అభివర్ణించిన ఇరాన్, ఇవి ఆ దేశ పతనానికే దారితీస్తాయని హెచ్చరించింది. - మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన వెనుక దేశవ్యతిరేక శక్తులు



- రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలపై ధర్మపురి అర్వింద్ విమర్శలు
- రేవంత్ విదేశీ పర్యటనలన్నీ దేశంపై విద్వేషం చిమ్మే వర్గాలతోనే సాగుతున్నాయని ఆరోపణ
- కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని వ్యాఖ్య

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనల లక్ష్యంగా నిజామాబాద్ బీజేపీ ఎంపీ - మిగతా 2 లో

# రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

- పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్
- 22ఏ పేరుతో రెవెన్యూ శాఖలో దందాలు, వేధింపులు సాగుతున్నాయన్న హరీశ్
- ప్రైవేట్ ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని మండిపాటు
- రెవెన్యూ శాఖలో 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని ఆరోపణ



2లో

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన బహిరంగ లేఖ రాశారు. ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న రెవెన్యూ తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22ఏ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు సాగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ

### నా కుమార్తె వ్యాఖ్యలు

## పూర్తిగా వ్యక్తిగతం

క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ



- రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత అనుచిత వ్యాఖ్యలు
- కొండా సురేఖకు నోటీసులు జారీ చేసిన పీసీసీ క్రమశిక్షణ కమిటీ
- కమిటీ ఎదుట హాజరై వివరణ ఇచ్చిన సురేఖ

సీఎం రేవంత్ రెడ్డి, పరకాల నియోజకవర్గంపై తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు - మిగతా 2 లో

## మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది



- ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం క్షీణించిందన్న రాహుల్
- మోదీ, అమిత్ షా రాజకీయ ఆధిపత్యం తగ్గిందని వ్యాఖ్య
- కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడి

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర - మిగతా 2 లో

## మోహన్ భగవత్‌కు దౌత్య మర్యాదలు వద్దు

అమెరికా కమిషన్ సంచలన వ్యాఖ్యలు



- ఆర్ఎస్ఎస్‌పై ఆంక్షలు విధించాలని యూఎస్సీఐఆర్ఎఫ్ డిమాండ్
- మోహన్ భగవత్ అమెరికా పర్యటనకు ముందు ప్రతిపాదన
- ఆర్ఎస్ఎస్ నేతలకు దౌత్య మర్యాదలు వద్దన్న కమిషన్
- మత స్వేచ్ఛ ఉల్లంఘనలపై ఆర్ఎస్ఎస్‌పై ఆరోపణలు
- గతంలోనూ భారత్‌పై యూఎస్సీఐఆర్ఎఫ్ తీవ్ర నివేదిక

ఆర్ఎస్ఎస్‌పై ఆంక్షలు విధించాలని అమెరికాకు చెందిన మత స్వేచ్ఛల కమిషన్ - మిగతా 2 లో

# దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి

- మన మధ్య బలమైన సహకారం అవసరం: సీఎం విజయ్
- దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం పెరగాలన్న సీఎం విజయ్
- డ్రగ్స్ రహిత దక్షిణ భారతం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు
- ఆర్థిక కూటమిగా ఏర్పడి ప్రయోజనాలు కాపాడుకోవాలని సూచన
- నీట్ రద్దు, డీలిమిటేషన్‌పై హామీ ఇవ్వాలని కేంద్రానికి డిమాండ్
- నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులను అమలు చేయాలని విజ్ఞప్తి




2లో

డ్రగ్స్ రవాణాపై ఉమ్మడి పోరాటం, ఆర్థిక కారిడార్ల నిర్మాణం, బ్లూ ఎకానమీ విస్తరణ, దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకారంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి

# మత్స్యకారుల గల్లంతుపై చంద్రబాబు సీరియస్ ఎస్‌వోపీ అమలు చేయాలని ఆదేశం

- కోనసీమ మత్స్యకారుల గల్లంతుపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన ఎస్‌వోపీ అమలు చేయాలని అధికారులకు ఆదేశం
- మత్స్యకారుడు అప్పన్న కోసం గాలింపు ముమ్మరం చేయాలన్న హోంమంత్రి అనిత
- కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న విస్తృత గాలింపు చర్యలు
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వ భరోసా



2లో

బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారుల గల్లంతు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాదని, భవిష్యత్తులో ఇలాంటివి

### స్థానిక పోరుకు

## జనసేన సై

ఆ వ్యూహం గత ఎన్నికలకే పరిమితమన్న పవన్ కల్యాణ్



- విధివిధానాల రూపకల్పనకు ఎమ్మెల్యేలు, సీనియర్లతో ప్రత్యేక కమిటీ
- సార్వత్రిక ఎన్నికలకు భిన్నంగా స్థానికల్లో మెరుగైన స్థాయిలో పోటీ
- గత ప్రభుత్వ హయాంలో పోరాడిన శ్రేణుల స్ఫూర్తిని గౌరవిస్తామని హామీ
- కొన్నిచోట్ల కూటమి ధర్మం పాటించడం లేదని ఎమ్మెల్యేల ప్రస్తావన

రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ సమాయత్తమవుతోంది. - మిగతా 2 లో

## గ్రూప్-1పై విచారణకు మేము రెడీ



- డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?: చంద్రబాబుకు జగన్ సవాల్
- లోకేశ్‌ను కాపాడేందుకే గ్రూప్-1పై తప్పుడు ప్రచారమన్న జగన్
- గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల, ప్రిలిమ్స్ టీడీపీ హయాంలోనే జరిగాయని వెల్లడి
- హైకోర్టు ఆదేశాలతోనే మాన్యువల్ మూల్యాంకనం చేశామని స్పష్టీకరణ
- హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం జరగలేదని, సిట్ దర్యాప్తుపై విమర్శలు

ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. - మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన వెనుక దేశవ్యతిరేక శక్తులు

మొదటిపేజీ తరువాయి - ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కార్పొరేట్ పెట్టుబడుల సేకరణ పేరుతో రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న విదేశీ పర్యటనలన్నీ భారత్‌పై విద్వేషం చిమ్మే వర్గాలతోనే సాగుతోందని ఆయన ఆరోపించారు. జార్జ్ సోరోస్ వంటి భారత్ వ్యతిరేక భావజాలం కలిగిన వ్యక్తులు, సంస్థల నిధులతో నడిచే వేదికల వద్దకే సీఎం వెళుతున్నారని విమర్శించారు. దేశవ్యతిరేక ఐడియాలజీ ఉన్న సంస్థలను కలవడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. అలాగే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను హెచ్చరిస్తూ... గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో రాజకీయ నాయకుల మాటలు విని పలువురు అధికారులు చివరకు జైలుపాలు కావాల్సి వచ్చిందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి వల్ల అధికారులకు ఎటువంటి రక్షణ ఉండదని, భవిష్యత్తులో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. వచ్చే 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## నా కుమార్తె వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతం

మొదటిపేజీ తరువాయి - పూర్తిగా ఆమె వ్యక్తిగత అభిప్రాయాలని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ జారీ చేసిన నోటీసులకు స్పందిస్తూ, హైదరాబాద్‌లోని కమిటీ ఎదుట హాజరై ఈ మేరకు తన వివరణను సమర్పించారు. తన కుమార్తె అయినంత మాత్రాన ఆమె వ్యక్తం చేసిన రాజకీయ, వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరిని బాధ్యులను చేయడం సముచితం కాదని, అది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఈ సందర్భంగా సురేఖ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, పీసీసీ నాయకత్వం, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణమైన గౌరవం, విశ్వాసం ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో తన ప్రమేయం ఏమాత్రం లేదని... ప్రజాస్వామ్య విలువలు, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తనకు జారీ చేసిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలని కమిటీకి విజ్ఞప్తి చేశారు.

## రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

మొదటిపేజీ తరువాయి - శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. చట్టప్రకారం నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు అడ్డుకోవాల్సిన 22ఏ నిబంధనను, ప్రైవేట్ ఆస్తులపై కావాలనే కృత్రిమ వివాదాలు సృష్టించి డబ్బులు గుంజడానికి వాడుకుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ నుంచి ప్రారంభించి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ (ఎవీణూ) అనుమతులు ఉన్న వేలాది ప్లాట్లు, నివాసాలను ఏకపక్షంగా నిషేధిత జాబితాలో చేర్చి సామాన్యులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే క్రమబద్ధీకరించిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ఖూజ) భూములను, క్లియర్ రిజిస్టర్డ్ పత్రాలు ఉన్న ఆస్తులను మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం తీవ్ర దుర్మార్గమని విమర్శించారు. రెవెన్యూ శాఖలో ఏకంగా 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఒకసారి 22ఏ జాబితాలో పెట్టిన భూములను మళ్లీ తొలగించాలంటే మార్కెట్ విలువలో 30 శాతం కమీషన్లు ఇవ్వాలని దళారులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న అత్యంత విలువైన భూములను బ్లాక్ చేసి, రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లకు ఒప్పుకోవాలని యజమానులపై ఒత్తిడి తెస్తున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రి జిల్లాలో 40 వేల ఎకరాలను ఈ జాబితాలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా బయటపెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 22ఏ జాబితాలో కొత్తగా చేర్చిన, అలాగే తొలగించిన ప్రతి భూమి వివరాలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ, ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. జిల్లాల వారీగా ఈ నిషేధిత భూముల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి పారదర్శకత నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఒక అవినీతి మంత్రిని కాపాడేందుకు ప్రజల నమ్మకాన్ని పణంగా పెడుతున్నారని, రాహుల్ గాంధీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## అమెరికాది ‘ఆర్థిక ఉగ్రవాదం’: ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ ఘాటు స్పందన

మొదటిపేజీ తరువాయి - ఇరాన్‌పై ట్రంప్ ప్రకటించిన ఆర్థిక యుద్ధాన్ని ఆ దేశ విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. అమెరికా ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యల నుంచి ప్రపంచం దృష్టిని మళ్లించేందుకే ఆ దేశ ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని ఇరాన్ అధికారులు ఆరోపించారు. భారీగా పెరిగిన అప్పులు, వడ్డీల భారం వంటి సంక్షోభాల నుంచి గట్టెక్కేందుకే ట్రంప్ ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారని వారు విమర్శించారు. ఈ పరిణామాలపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’ ద్వారా స్పందించారు. అమెరికా సాగిస్తున్న ‘ఆర్థిక ఉగ్రవాదం’ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు, వివిధ దేశాల సార్వభౌమాధికారానికి పెను ముప్పుగా పరిణమించిందని పేర్కొన్నారు. అమెరికా అప్పులు సుమారు 40 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయని గుర్తు చేస్తూ, ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు ఆ దేశ రుణభారాన్ని మరింత పెంచుతాయని విమర్శించారు. ఇరాన్‌కు సహకరించే దేశాలు తీవ్ర ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. ఇరాన్‌ను ఒంటరిని చేసి ఓడించేందుకు మిత్రదేశాలన్నీ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, ఇరాన్ ఎప్పటికీ అణు ఆయుధాలను సమకూర్చుకోకూడదని స్పష్టం చేశారు. అయితే, ఇటువంటి విఫల విధానాల వల్ల అమెరికాకు మరిన్ని పరాజయాలు తప్పవని ఇరాన్ దీటుగా సమాధానమిచ్చింది.

## మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది

మొదటిపేజీ తరువాయి - హోంమంత్రి అమిత్ షాలపై మరోసారి విమర్శలు గుప్పించారు. ఎన్డీయేలో బీజేపీ రాజకీయ ఆధిపత్యం క్షీణించిందని... మోదీ, అమిత్ షా రాజకీయ ప్రయాణం ముగిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బీజేపీకి స్వతంత్రంగా మెజారిటీ లేకపోవడం వల్ల ఆ పార్టీ రాజకీయ శక్తి, పట్టు పూర్తిగా తగ్గిపోయాయని ఆయన విమర్శించారు. గతంలో చూపిన రాజకీయ ఆధిపత్యాన్ని మోదీ, అమిత్ షా జోడీ ఇప్పుడు కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ, ‘ఇండియా’ కూటమి మరింత వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని, రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## మోహన్ భగవత్‌కు దౌత్య మర్యాదలు వద్దు



మొదటిపేజీ తరువాయి - (యూఎస్సీఐఆర్ఎఫ్) డిమాండ్ చేసింది. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ నెల 29న న్యూయార్క్ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఈ ప్రతిపాదన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. భగవత్‌తో పాటు ఆర్ఎస్ఎస్ నేతలకు అమెరికా ప్రభుత్వం ఉన్నత స్థాయి దౌత్య మర్యాదలు ఇవ్వొద్దని కమిషన్ సభ్యులు కోరారు. ఆర్ఎస్ఎస్‌కు చెందిన అనుబంధ సంస్థలు భారత్‌లో మైనారిటీలపై దాడులకు పాల్పడ్డాయని యూఎస్సీఐఆర్ఎఫ్ ఛైర్మన్ ఆసిఫ్ మహమూద్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఆర్ఎస్ఎస్ సభ్యుడేనని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నేతలపై ఆంక్షలు విధించాలని కమిషనర్ జీన్ మిల్స్ సూచించారు. మత స్వేచ్ఛ ఉల్లంఘనలకు బాధ్యులైన ఆర్ఎస్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. మార్చిలో విడుదల చేసిన వార్షిక నివేదికలోనూ భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన యూఎస్సీఐఆర్ఎఫ్.. ఆర్ఎస్ఎస్, రా వంటి సంస్థలపై ఆంక్షలు విధించాలని సిఫార్సు చేసింది. అయితే యూఎస్సీఐఆర్ఎఫ్ ఆరోపణలను భారత్ గతంలోనే ఖండించింది. భారత్‌పై వక్రీకరించిన, ఏకపక్ష చిత్రాన్ని ఆ సంస్థ చూపుతోందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అనుమానాస్పద వర్గాలు, భావజాల కథనాల ఆధారంగా యూఎస్సీఐఆర్ఎఫ్ నివేదికలు తయారవుతున్నాయని విమర్శించింది. భారత బహుళత్వ సమాజంపై తప్పుడు ముద్ర వేసేందుకు ఆ సంస్థ ప్రయత్నిస్తోందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మండిపడ్డారు. అమెరికాలో హిందూ దేవాలయాలపై దాడులు, భారతీయులపై పెరుగుతున్న అసహనాన్ని ముందుగా పరిశీలించాలని సూచించారు.

## మత్స్యకారుల గల్లంతుపై చంద్రబాబు సీరియస్ ఎస్‌వోపీ అమలు చేయాలని ఆదేశం

మొదటిపేజీ తరువాయి - పునరావృతం కాకుండా పటిష్టమైన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఞూా-ఈఖఅఋతీఎ ాజూవతీఖఅస్రూతీశీఎవఎబతీవ) అమలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై గురువారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, గాలింపు చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సమీక్ష సందర్భంగా చంద్రబాబు పలు కీలక ప్రశ్నలను అధికారులపై సంధించారు. “బోటులో ట్రాన్స్‌పాండర్ ఏమైంది? ఆ బోటు ఒక్కటే ఎందుకు వేటకు వెళ్లింది? గల్లంతైనట్లు సమాచారం ఎప్పుడు అందింది? గాలింపు చర్యలు ఎప్పుడు ప్రారంభించారు?” అంటూ లోతుగా ఆరా తీశారు. కేవలం ఘటన జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందస్తు నివారణ చర్యలపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలో గాలింపు చర్యలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. ఈ నెల 3వ తేదీన అల్లవరం మండలం ఓడలరేవు తీరం నుంచి ఏడుగురు మత్స్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లారు. సాధారణంగా 10 రోజుల్లో తిరిగి రావాల్సి ఉండగా, గడువు దాటినా వారి నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. దీంతో మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. గల్లంతైన బోటులో 15 రోజులకు సరిపడా రేషన్, వెయ్యి లీటర్ల డీజిల్ ఉన్నాయని, ప్రాథమిక సమాచారం ప్రకారం బోటు విశాఖ లేదా పారాదీప్ వైపు వెళ్లి ఉండవచ్చని జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసులు విస్తృత స్థాయిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. సమీక్ష సందర్భంగా చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సాంకేతిక లోపాలు, భద్రతా వైఫల్యాలపై దృష్టి సారించాలని సూచించారు.

### గల్లంతైన మత్స్యకారుల వివరాలు:

కోపనాతి రామకృష్ణ (కొమరగిరిపట్నం), సంఘాని తాతారావు (బలుసుతిప్ప), పాలెపు శాంతారావు (ఓడలరేవు), ఏసుదాస్ (అడగట్లపాలెం), కొల్లాటి శ్రీనివాస్ (ఓడలరేవు), కాటాడి సతీశ్ (పశువులంక), కర్రి రాముడు (నక్క రామేశ్వరం). వీరి ఆచూకీ కోసం అధికారులు అన్నివిధాలా ప్రయత్నిస్తున్నారు.

## స్థానిక పోరుకు జనసేన సై.. ఆ వ్యూహం గత ఎన్నికలకే పరిమితమన్న పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి - ఈ ఎన్నికలే లక్ష్యంగా పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్ణయించారు. సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించిన వ్యూహానికి భిన్నంగా, క్షేత్రస్థాయి బలాబలాలకు అనుగుణంగా ఈ ఎన్నికల్లో జనసేన ప్రభావశీలమైన పోటీ ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన విధివిధానాల రూపకల్పనకు ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. గురువారం శాసనసభ ప్రాంగణంలోని తన కార్యాలయంలో జరిగిన జనసేన శాసనసభ పక్ష సమావేశంలో ఆయన పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో ఎన్నో దాడులు, బెదిరింపులు, ఒత్తిళ్లు ఎదురైనా ధైర్యంగా నిలబడిన జనసైనికులు, వీర మహిళల పోరాట స్ఫూర్తిని ఎప్పటికీ విస్మరించబోమని అన్నారు. వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ఈ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. “నామినేషన్ వేయలేని పరిస్థితులు సృష్టించినా, అప్పటి పాలకులను ఎదిరించి పోటీలో నిలిచిన మన శ్రేణుల త్యాగం విలువైనది. వారి స్ఫూర్తికి తగిన గౌరవం దక్కేలా ఈసారి జనసేన నిలబడుతుంది” అని ఆయన పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, అప్పటి దాష్టీక పాలనను అంతం చేయాలనే లక్ష్యంతోనే జనసేన కేవలం 21 స్థానాలకు పరిమితమై పోటీ చేసిందని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఆ వ్యూహం కేవలం ఆ ఎన్నికలకే పరిమితమని, స్థానిక ఎన్నికల్లో ప్రాంతాలవారీగా రాజకీయ, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు ఉంటాయని వివరించారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకే పరిమితం కాకుండా, తమ పరిధిలోని ఇతర ప్రాంతాల్లో జనసేన బలాబలాలను అంచనా వేయాలని ఆదేశించారు. పోటీకి అనువైన స్థానాలను గుర్తించి, పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదిక ఇవ్వాలని సూచించారు. రాబోయే ఎన్నికల కార్యాచరణ, విధివిధానాల రూపకల్పన కోసం 9 నుంచి 11 మంది సభ్యులతో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ ఈ కమిటీ పనిచేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కొందరు ఎమ్మెల్యేలు, కొన్ని నియోజకవర్గాల్లో మిత్రపక్షాల నేతల వైఖరి వల్ల శ్రేణుల్లో అసహనం వ్యక్తమవుతోందని, కూటమి ధర్మానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని పవన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్, ఈ అంశాలు తన దృష్టిలో ఉన్నాయని, పార్టీ శ్రేణుల మనోభావాలను తప్పక గౌరవిస్తామని హామీ ఇచ్చారు. వారికి రాజకీయంగా అండగా నిలుస్తూ, మెరుగైన అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సుదీర్ఘ సమావేశంలో రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, ఏపీ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ నాగబాబు, రాజ్యసభ సభ్యుడు లింగమనేని రమేశ్, ప్రభుత్వ విప్‌లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్ సహా పలువురు జనసేన

## గ్రూప్-1పై విచారణకు మేము రెడీ

మొదటిపేజీ తరువాయి - డీఎస్సీ అక్రమాల నుంచి కుమారుడు నారా లోకేశ్‌ను కాపాడుకునేందుకే, ఏపీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. గ్రూప్-1 వ్యవహారంపై సీబీఐ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీ కుంభకోణంపై సీబీఐ విచారణకు చంద్రబాబు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. డీఎస్సీపై దర్యాప్తు చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి వివరించారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వమే హడావిడిగా ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే మే 26న ప్రిలిమ్స్ పరీక్ష కూడా పూర్తయిందని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రిలిమ్స్ ఫలితాలు ప్రకటించి, 2020 డిసెంబర్‌లో మెయిన్స్ నిర్వహించామని తెలిపారు. టీడీపీ హయాంలోనే జరిగిన పరీక్షలో ఎంపికైన వారికి ఇప్పుడు రాజకీయ రంగు పులమడం దారుణమని అన్నారు. కోవిడ్ కారణంగా మూల్యాంకనం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ఏపీపీఎస్సీ కమిషన్ డిజిటల్ మూల్యాంకనానికి నిర్ణయం తీసుకుందని, అయితే దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారని జగన్ వివరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొననందున, హైకోర్టు ఆదేశాల మేరకు డిజిటల్ మూల్యాంకనాన్ని పూర్తిగా పక్కనపెట్టి, మాన్యువల్ పద్ధతిలోనే జవాబు పత్రాలను దిద్దామని స్పష్టం చేశారు. ఆ మార్కుల ఆధారంగానే 163 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని, ఈ ప్రక్రియ మొత్తం హైకోర్టు పర్యవేక్షణలోనే జరిగిందని తెలిపారు. ఇప్పుడు సంబంధం లేని డిజిటల్ మూల్యాంకనంపై ఆరోపణలు చేయడం కేవలం ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడమేనని విమర్శించారు. గ్రూప్-1 మూల్యాంకనం హాయ్‌ల్యాండ్‌లో జరిగిందంటూ చేస్తున్న ప్రచారాన్ని జగన్ తీవ్రంగా ఖండించారు. అక్కడ ఎలాంటి మూల్యాంకనం జరగలేదని, ఈ విషయాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నియమించిన సిట్ కూడా హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొందని గుర్తుచేశారు. తమపై బురద జల్లేందుకు దర్యాప్తు బృందాలను వాడుకోవడం చంద్రబాబుకు అలవాటేనని ఆరోపించారు. నాలుగేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్న వారిపై విషం కక్కుతూ, వారి భవిష్యత్తును నాశనం చేయాలని చూడటం సరికాదని జగన్ హితవు పలికారు. ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా చివరకు నిజమే గెలుస్తుందని ఆయన అన్నారు.

## దక్షిణ కొరియాపై కిమ్ సోదరి మాటల దాడి.. అదే సమయంలో క్షిపణుల వర్షం

మొదటిపేజీ తరువాయి - జోంగ్ ఉన్ సోదరి కిమ్ యో జోంగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకస్మిక ఆదేశాలతో ఈ విన్యాసాల స్థాయిని తగ్గించారని, ఇది దక్షిణ కొరియాను తీవ్ర ఇరకాటంలోకి నెట్టిందని ఆమె ఎద్దేవా చేశారు. యోన్‌హాప్ న్యూస్ ఏజెన్సీ కథనం ప్రకారం, గురువారం కిమ్ యో జోంగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. “అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అకస్మాత్తుగా విన్యాసాల స్థాయిని తగ్గించాలని ఆదేశించారు. దీంతో, సియోల్ తాము ఎంతో ఇష్టపడే ‘యుద్ధ క్రీడలను’ రద్దు చేసుకోవాల్సిన దీనస్థితిలో పడింది” అని ఆమె వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ పరిణామం దక్షిణ కొరియాకు పెద్ద అవమానమని, అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాల చరిత్రలో ఇంతకుముందెన్నడూ జరగని ‘తొలి సమస్య’ ఇదేనని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. విన్యాసాల కుదింపును గౌరవిస్తామని చెబుతూనే, మరోవైపు స్వతంత్ర సైనిక సామర్థ్యాన్ని పెంచుకుంటామని చెప్పడం ఆయన ద్వంద్వ వైఖరికి, ఆందోళనకు నిదర్శనమని విమర్శించారు. “అమెరికా అనే క్రూరమైన యజమానిని నమ్ముకున్న దక్షిణ కొరియా అధికారులకు ఇది స్పష్టమైన విపత్తు. అమెరికా భద్రతా సహాయం ఇకపై ఉచితం కాదని ప్రపంచం చూస్తోంది” అంటూ ఆమె తీవ్రమైన పదజాలంతో విరుచుకుపడ్డారు. కిమ్ యో జోంగ్ ఈ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలోనే ఉత్తర కొరియా క్షిపణుల వర్షం కురిపించింది. గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో ప్యాంగ్యాంగ్ ప్రాంతం నుంచి తూర్పు సముద్రం వైపు సుమారు డజను స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ (జీజూ) ధ్రువీకరించారు. దీనిపై అమెరికాతో కలిసి మరింత విశ్లేషణ జరుపుతున్నామని తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో, దక్షిణ కొరియా సైన్యం అప్రమత్తమైంది. ఉత్తర కొరియా నుంచి మరిన్ని ప్రయోగాలు జరిగే అవకాశం ఉందని భావిస్తూ గగనతలంపై నిఘాను పటిష్ఠం చేసింది. అమెరికా, జపాన్‌లతో కలిసి సమాచారాన్ని పంచుకుంటూ, ఎటువంటి కవ్వింపునైనా ఎదుర్కొనేందుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని జేసీఎస్ స్పష్టం చేసింది.

## దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి




మొదటిపేజీ తరువాయి - విజయ్ పిలుపునిచ్చారు. మహాబలిపురంలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశ జీడీపీలో 30 శాతానికి పైగా వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు తయారీ, ఎగుమతులు, సేవల రంగాల్లో కేంద్రంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.

### ఆర్థిక కూటమిగా ఎదగాలి

తయారీ జోన్లు, లాజిస్టిక్స్ పార్కులు, ఫ్రైట్ కారిడార్ల ద్వారా దక్షిణ ప్రాంతం ఒక సమీకృత ఆర్థిక కూటమిగా పనిచేయాలని సీఎం విజయ్ ఆకాంక్షించారు. బెంగళూరులోని బొమ్మసంద్ర నుంచి హోసూర్ వరకు మెట్రో రైలు విస్తరణను స్వాగతించిన ఆయన, ఇది అంతర్రాష్ట్ర సహకారానికి ఒక నమూనా అని అభివర్ణించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ‘డ్రగ్స్ రహిత దక్షిణ భారతం’ కోసం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా సమాచారాన్ని పంచుకుంటూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలపై నియంత్రణ, అనధికార పంపిణీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### సముద్ర తీరంతో అభివృద్ధి

దక్షిణాది అభివృద్ధిలో బ్లూ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలని విజయ్ అన్నారు. 1,076 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న తమిళనాడు.. పోర్టులు, తీరప్రాంత నౌకాయానం, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం వంటి రంగాల్లో ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆర్థిక సమాఖ్య విధానంపై మాట్లాడుతూ.. రాబోయే ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపులో రాష్ట్రాల అవసరాలు, పనితీరు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలకు నష్టం జరగకూడదని, జీఎస్టీ తర్వాత పన్ను రేట్లను నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలని అన్నారు.

### నీట్, నదీ జలాలపై స్పష్టమైన వైఖరి

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులు, ట్రైబ్యునల్ అవార్డులను అమలు చేయడం ద్వారా దిగువ రాష్ట్రాల హక్కులను కాపాడాలని విజయ్ డిమాండ్ చేశారు. కావేరీ జలాల విషయంలో ఆదేశాలను సకాలంలో అమలు చేయాలని, ముల్లపెరియార్ డ్యామ్ భద్రత, నీటి నిల్వను 152 అడుగులకు పెంచే అంశం న్యాయస్థానాల నిర్ణయాల మేరకే జరగాలని స్పష్టం చేశారు. నీట్ పరీక్షపై తమిళనాడు వ్యతిరేకతను పునరుద్ఘాటించిన ఆయన.. ఇది గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం చేస్తుండటంతో రాష్ట్ర కోటాలోని మెడికల్, డెంటల్, ఆయుష్ సీట్లను 12వ తరగతి మార్కుల ఆధారంగా భర్తీ చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన కారణంగా డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రం కూడా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. “బలమైన రాష్ట్రాలతోనే దేశం బలోపేతమవుతుంది. విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్ట పాలన ద్వారా పరిష్కరించుకోవడానికి తమిళనాడు సిద్ధంగా ఉంది” అని ఆయన చెప్పుకొచ్చారు.

## దేశానికి సమాచార, సాంకేతిక విజ్ఞానాన్ని పరిచయం చేసిన నవభారత రూపశిల్పి, భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ - పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 20:** " దేశ ప్రగతి, ఆధునిక భారత నిర్మాణం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం - పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం." భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కేపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి ఆహ్వానం మేరకు రాజీవ్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కేపిహెచ్బి బస్‌స్టాండ్‌లో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి సత్యం శ్రీరంగం హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులకు పునాదులు వేయడం ద్వారా దేశ భవిష్యత్తుకు బలమైన బాటలు వేసిన మహానేత రాజీవ్ గాంధీ. 40 సంవత్సరాల వయస్సులో భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి అయ్యాడని,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వారు చేసిన సేవలు గురువారం యువతకు ఎంతో మార్గదర్శనంగా నిలుస్తూ రాజకీయాలో రణించేలా చేస్తుందని అన్నారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్,టెలికాం ఒ ఐటీ విప్లవం, స్థిరమైన శాంతి ఒప్పందాలను బలోపేతం చేయడం వంటి బహుళ జోక్యాల ద్వారా 21వ శతాబ్దంలో భారతదేశాన్ని మార్చారని, దేశానికి అతిపిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి మనందరికీ ఎల్లప్పుడూ మార్గదర్శకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవ రావు, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గాలి బాలాజీ, దేశాల్, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, డివిజన్ ల అధ్యక్షులు రాజేష్ శంకర్ గౌడ్, మస్తాన్ రెడ్డి, కలికోట శంకర్, కిలారు శ్రీనివాసబాబు, కొండల్ రెడ్డి, మేకల మైకల్, ఇావీజ డైరెక్టర్ ఫణి కుమార్,సాయి బాబు చౌదరి, కృష్ణ రాజ్ పుత్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, రజిత, స్వరూప గౌడ్, బచ్చు మల్లి, రామారావు, సరోజ, సుజాత, అరవింద, ప్రణీత, పిడికిటి గోపాల్ చౌదరి, నితీష్ గౌడ్, కల్పన, రంగ ప్రసాద్, పవన్, జిబిన్ మహిళా కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సద్భావన దివస్ స్ఫూర్తితో రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకల సందేశం యువతే దేశానికి బలం

ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు ---

సామరస్యమే సందేశం, యువతకు దిశ

రాజకీయాల్లోకి యువత: రాజీవ్ గాంధీ దూరదృష్టి మళ్లీ స్ఫూర్తి

కూకట్‌పల్లిలో రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు ---

సామరస్యమే మార్గం

**నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 20:** మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ప్రాంతం భక్తి, ప్రేరణలతో నిండిపోయింది. నాయకులు, పార్టీ శ్రేణులు, కాంగ్రెస్ కార్యకర్తలు రాజీవ్ గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన దూరదృష్టి తన కాలానికి మించి సాగిందన్న భావనతో, లక్షలాది యువత భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్, టీపీసీసీ సభ్యుడు సత్యం శ్రీరంగం, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే గాలి బాలాజీ, కొప్పిసెట్టి దినేష్ కుమార్, గోటిముక్కల వెంకటేశ్వరరావు, జేశ్వంత్ రావు, చలసాని నలినికాంత్, పోడుగు అప్పారావు, నాగిరెడ్డి, మేఖల మిక్వెల్, సాయిబాబా చౌదరి, గంధం రాజు, ఫణీంద్ర, స్వరూప గౌడ్, బాలాజీ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, నితీష్ గౌడ్ ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు హాజరయ్యారు. ఈ ప్రత్యేక



సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ---"ఆగస్టు 20, 2026న భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 82వ జయంతి దేశవ్యాప్తంగా శ్రద్ధగా జరుపుకుంటున్నాం. ఈ రోజును సద్భావన దివస్ (సామరస్య దినం)గా కూడా గుర్తు చేస్తారు. మన దేశాన్ని ఏకం చేసే విలువలు---జాతీయ సమైక్యత, శాంతి, సామరస్యమే---ఈ రోజున మళ్లీ మనకు గుర్తుకు వస్తాయి" అన్నారు. రాజీవ్ గాంధీ భారత అత్యంత యువ ప్రధానమంత్రిగా (1984--1989) పనిచేసి దేశ భవిష్యత్తు రూపుదిద్దడంలో కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తుచేశారు. టెలికమ్యూనికేషన్స్, డిజిటల్ విప్లవానికి బాటలు వేసిన ప్రణాళికలు, యువతకు విద్యా అవకాశాలు చేరువ చేసే నిర్ణయాలను బండి రమేష్ వివరించారు. ముఖ్యంగా గ్రామీణ విద్యకు ప్రాధాన్యం ఇచ్చే నవోదయ విద్యాలయాల వంటి కార్యక్రమాలను ఉటంకించారు. యువత రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచాలన్న ఆలోచనలో భాగంగా ఓటు హక్కు వయసును 18కి తగ్గించాలన్న ప్రతిపాదనను కూడా ఆయన గుర్తించారు. అదే విధంగా ఈ నివాళులు రేపటి ఆశలకు సంకేతమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి యువత సాధికారత, ఉపాధి, నైపుణ్యాధారిత విద్యపై దృష్టి సారించి పలు కీలక సంస్కరణలు తీసుకువస్తున్నారని బండి రమేష్ చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసే వయసును 21కి తగ్గించే ప్రతిపాదన, యువ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, నియామక సంస్థల సంస్కరణల ద్వారా కెరీర్ మార్గాలు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉండేలా చేయాలన్న ప్రయత్నాలను పేర్కొన్నారు. "యువత రాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడే దేశం మరింత బలంగా మారుతుంది" అని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ నమ్మకం ప్రకారం---ధైర్యం, యువ ఉత్సాహం, అందరినీ కలుపుకొని వెళ్లే ఆలోచనలతో భారత భవిష్యత్తు నిర్మించాలని ఈ కార్యక్రమం సందేశమిచ్చింది. పూలమాలలు, నినాదాలతో స్పష్టం అయినది ఒక్కటే: రాజీవ్ గాంధీ వారసత్వం మాటల్లో మాత్రమే కాదు---భారతాన్ని ఏకం చేయాలన్న, యువతకు శక్తినివ్వాలన్న, సామరస్యంతో ఆశలను ముందుకు తీసుకెళ్లాలన్న దృష్టిలోనూ కొనసాగుతుంది.

# 22 ఏ సెక్షన్ లో భూముల చేర్పు పై సిబిఐ విచారణ జరపాలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ప్రజల ఆస్తులతో ఆటలాడితే సహించేది లేదు...

బిఆర్ఎస్ తరపున పోరాటం తప్పదు

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 20:** గురువారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి శేషాద్రి నగర్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పట్ల వ్యవహరిస్తున్న నిరంకుశ పరిపాలనపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విరుచుకుపడ్డారు ...ముఖ్యంగా మూడు సంవత్సరాల నుంచి కాలయాపన తప్ప ఒక్క మంచి పని చేసిన పాపాన పోలేదని.. 22 ఏ సెక్షన్ లో ప్రజల ఆస్తులు చేర్చి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత జనవరిలో(దాదాపు 8నెలల క్రితం) కైతలాపూర్ లో రిజిస్ట్రేషన్ ఆఫీస్ శంకుస్థాపన కొరకు వచ్చినప్పుడు 22ఏ సెక్షన్ లో ప్రజల ఆస్తులు ఉండడం వల్ల నానా ఇబ్బందులు పడుతున్నారని ఆనాడే చెప్పానని.. కానీ ఇప్పుడు ఏమీ తెలియనట్టు అధికారులు తప్పుతో ఇదంతా జరిగిందని ఒక మంత్రి క్షమాపణ చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.. ఇలా ప్రజల ఆస్తులు 22ఖ సెక్షన్ లో చేర్చి వారి దగ్గరికి వచ్చి ముడుపులు సమర్పించిన వారికి ఉపశమనం కలిగిస్తున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయని..దీనిపై కచ్చితంగా సి.బి.ఐ విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు.. తెలంగాణలో కోటి ఎకరాలును ఈ 22 ఏ సెక్షన్ లో పెట్టడం వల్ల కచ్చితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ...ఇదా ప్రజాపాలన అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. ఇదంతా కేవలం డబ్బులు దండుకోవడానికి తప్ప మరి ఏదీ లేదని ఇప్పుడు అధికారులు తప్పంటూ మాట్లాడటం ఎంతవరకు సమంజసము అని అన్నారు.. ఇప్పటికైనా అధికారులు మేల్కొని జాగ్రత్తగా ఉండకపోతే భవిష్యత్తులో మీరు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హితవు పలికారు ..ఉదాహరణకు కెపిహెచ్బి లోని వసంత్ నగర్ ,సర్దార్ పటేల్ నగర్ ,సి .బి. సి .ఐ .డి , సాయి నగర్,అలాగే ఆల్విన్ కాలనీ తులసి నగర్ ఇవన్నీ కూడా దాదాపు 50 సంవత్సరాల నుంచి పట్టా భూముల్లో ప్రజలు నివసిస్తున్నారని వీటిని కూడా 22ఎలో చేర్చడం ఏ ప్రాతిపదికన చేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు ...ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడకపోతే కచ్చితంగా పోరాటం చేస్తామని ..దీన్ని వదిలే ప్రసక్తి లేదని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.. ప్రజలకు సంక్షేమ పథకాలను కూడా పక్కనపెట్టి చివరికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కూడా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని.. రాష్ట్రానికి చెందిన బిజెపి కేంద్ర మంత్రులు కూడా దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం వచ్చిందని అన్నారు.. ఎన్నో కష్టనష్టాలను గూర్చి ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలు అడ్డుపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తీస్తే ఆ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని అన్నారు.. దీనిపై కచ్చితంగా సిబిఐ విచారణ జరిపించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.. ఇంత జరుగుతున్నా మాకు తెలియదు అధికారులు తప్పు అంటూ అనడం ప్రజలపై వీరికున్న చిత్తశుద్ధి మనకు అర్థమవుతుందని .. కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి మరియు ఆయన హయాంలో జరిగిన ఫ్లైఓవర్లు ఆసుపత్రుల నిర్మాణాలను ఇప్పుడు



ప్రారంభించడం తప్ప ఇంకేమీ లేదని...ఇప్పటికైనా ప్రజలు గ్రహించి వీరికి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆధారాలతో సహా మేము ఈ ప్రభుత్వం చేసిన ఘన కార్యాలు వివరిస్తామని ..రాఘవ కన్స్ట్రక్షన్ పేరుతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుకు వెళ్లడం ఆయనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆయన డబ్బులు సంపాదించుకోవడం తప్ప.. ఇంకేమీ లేదని ఎద్దేవా చేశారు.. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రజల పక్షాన లేకుంటే బిఆర్ఎస్ పార్టీ తరఫున కచ్చితంగా పోరాటం సాగిస్తామని అన్నారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు ,జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావు ,సీనియర్ నాయకులు తులసీరావ్ తదితరులు పాల్గొన్నారు..

# ఖద్దర్ బట్టల వెనుక కన్నీటి గాధలు..!?

అప్పులు.. ఆపై ఆర్థిక వనరులు కరువు..!

ప్రజల్లో ఉండలేక.. రాజకీయం చేయలేక అవస్థలు..!

ఆర్థిక అండదండలు ఇచ్చే "నీడ" కోసం ఎదురుచూపులు..!

పైన పటారం... లోన లొటారం అన్న చందంగా ద్వితీయ శ్రేణి లీడర్స్ స్థితి..!

ఖద్దర్ బట్టల కన్నీటి బాధ వర్ణించగలమా..!?

మల్లే శ్రీశైలం ???

**నిజం న్యూస్ హైదరాబాద్, ఆగస్టు 20:** ఖద్దర్ బట్టలు వేసుకున్న నాయకుల కన్నీటి బాధలు వర్ణనాతీతం..! ఒకపక్క చేసిన అప్పులు తీర్చలేక.. తాము అప్పుల్లో ఉన్నామని ప్రజలకు చెప్పలేక.. ఆర్థిక వనరులను పొందలేక అదే తెల్లని ఖద్దర్ దుస్తులు మాత్రం ధరించి ఖతర్నాక్ గా తయారై తిరుగుతున్న వారి పరిస్థితి పగవాడికి కూడా రావద్దు అంటూ కొందరు ద్వితీయ శ్రేణి రాజకీయ నాయకులు బోరుమంటున్నారు. ఖద్దర్ దుస్తులు వేసుకున్న తాము తమ మనసులోని బాధను మాత్రం "ఖద్దర్" తో కవర్ చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాల్లో యువత రాణించాలని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే రాజకీయ అగ్ర నాయకుల అండదండలు ఆచరణలో ఏమాత్రం ఉండవని పేర్కొంటున్నారు. రాజకీయాల్లోకి వచ్చిన ద్వితీయ, తృతీయ శ్రేణి లాంటి క్యాడర్ ఖద్దర్ దుస్తులకే పరిమితం కావాల్సి వస్తుందంటున్నారు. ఒకపక్క ఆర్థికంగా చితికి పోతూ.. మరొకపక్క అప్పుల్లో కూరుకుపోతూ.. మార్కెట్లో మాత్రం ఖద్దర్ దుస్తులతో కనిపిస్తూ.. తమ బాధను, భారమైన మర్యాదను కాపాడుకోవడానికి పడరాన్ని పాట్లు పడుతున్నామని వాపోతున్నారు.

**పైన పటారం.. లోన లోటారం.. ఖద్దర్ దుస్తుల యవ్వారం..!**

రాజకీయంలో వచ్చిన పాపానికి కద్దర్ దుస్తులు ధరించి మేకపోతు గాంభిర్యాన్ని ప్రదర్శించాల్సిన కర్మధాపరిచిందని పలువురు చోటామోటా నాయకులు అభిప్రాయపడుతున్నారు. పైకి తెల్లని దుస్తులు ధరించినప్పటికీ లోపల అంతా డొల్లగా మారిందని పేర్కొంటున్నారు. బయటికి హాట్ కేక్ లా కనిపించినా.. తినడానికి తిండి లేని పరిస్థితులు కూడా దాపురించేయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసిన అప్పులను తీర్చలేక.. సంసారాన్ని నెట్టలేక.. ప్రజలకు ముఖం చూయించలేక తప్పని పరిస్థితుల్లో తిప్పలు పడుతున్నామని పేర్కొంటున్నారు. ఒక్కోసారి ఖద్దర్ బట్టలను డ్రైవాష్ చేయించడానికి కూడా తమవద్ద డబ్బులు లేని పరిస్థితులు ఉన్నాయంటే అతిశయోక్తి కాదని అంటున్నారు. పార్టీలో పదోన్నతులు లేక.. ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన వారి బాధ భరించలేకపోతున్నామని దిగాలు చెందుతున్నారు.

**ఆర్థిక భరోసా కరువు.. అప్పుల బెడద బరువు..!?**

రాజకీయంలో పార్టీలకతీతంగా కొంతమంది ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు అప్పులు చేసి మరీ రాజకీయ ఊబిలో చిక్కుకుంటున్నారు. ప్రెస్టేజ్ కోసం రాజకీయం చేయాల్సి రావడంతో ఉన్న ఆస్తులు అమ్మి అప్పుల మీద అప్పులు చేసి అవి తీర్చలేక.. బాధను బయటికి చెప్పలేక... చెప్పినా ఫలితం లేక తమలో తాము బోరున విలపిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్ సైలెంట్ గా ఉండడం,




రియల్ ఎస్టేట్ వ్యాపారం అంతంత మాత్రమే కొనసాగడం, డబ్బు చలామణి, పెట్టుబడులు పెట్టే వ్యాపారులు రాకపోవడం పుండు మీద కారం చల్లినట్లు తమ పరిస్థితి తయారయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఆర్థిక వనరులను సూచించే నాయకుడు లేకపోవడం... రాజకీయ చదరంగంలో చిక్కుకొని బిక్కుమంటున్నామని వాపోతున్నారు.

**ఖద్దర్ దుస్తుల రాజకీయం భయం భయం..!? నేటి పరిస్థితుల్లో**

రాజకీయాల్లోకి వస్తే ఒక బాధ.. రాకుంటే మరొక బాధ అన్న చందంగా. తమ పరిస్థితి తయారయిందని కొంతమంది కిందిస్థాయి లీడర్స్ వాపోతున్నారు. ప్రస్తుత పరిస్థితులను తమకు ఏ విధంగా అనుకూలంగా మార్చుకోవాలో తెలియని పరిస్థితుల్లో ఉంటున్నామని పేర్కొంటున్నారు. తమకు కాసింత ఆర్థిక భరోసా కల్పించే నాయకులు కరువయ్యారని లోలోన లబోధిపోమంటున్నారు. తమ పరిస్థితి పొగాడికి కూడా రాకూడదని కోరుకుంటున్నారు. ప్రజల్లో తిరగలేక.. పస్తులు ఉండలేక రాజకీయం చేయకుండా ఉండలేక సతమతమవుతున్నట్లు సమాధానం ఇస్తున్నారు. వెనక చూస్తే గొయ్యి అన్న మాదిరిగా ఉందని అంటున్నారు. తమలోని నైపుణ్యాన్ని, ప్రాణం పెట్టి పనిచేసే స్వభావాన్ని, ప్రజల కోసం పాటుపడే వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవడంతో పాటు ఆర్థిక అండదండలు అందించే నాయకుడి నీడ కోసం నిరీక్షిస్తున్నామని నిగూఢ బాధను వ్యక్తం చేస్తున్నారు.!

## భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 20:** భారతరత్న, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా మూసాపేటలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద తూము వేణు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ అధ్యక్షులు, ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను, దూరదృష్టితో కూడిన నాయకత్వాన్ని, యువతపై ఆయనకున్న విశ్వాసాన్ని, అలాగే ఆధునిక భారతదేశ నిర్మాణంలో ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలన్న రాజీవ్ గాంధీ దూరదృష్టి, దేశంలో సాంకేతికత, విద్య, సమాచార రంగాలకు ఆయన అందించిన ప్రాధాన్యత, యువతకు ఆయన ఇచ్చిన ప్రోత్సాహం నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ నాయకత్వాన్ని, ఆయన ఆశయాలను, ప్రజాసేవ పట్ల ఆయన నిబద్ధతను, దేశ అభివృద్ధిపై ఆయన కన్న కలలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవకు అంకితమవ్వాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్క పెంటయ్య, తూము ఎల్లారావు, తూము వినయ్, తూము మనోజ్, రాజు యాదవ్, తూము రజనీకాంత్, చున్ను పాషా, నరసింహ యాదవ్, బాశెట్టి ప్రభాకర్, కేబుల్ శ్రీను, శేఖర్ గౌడ్, నయీమ్, తూము సచిన్, పండు, పెనుమల నరసింహ, టింకు, మోషిన్, జోజమ్మ, కరమ్మ, జాకీర్, పాషా, జిల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అమీర్ తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, చీఖ× నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాజీవ్ గాంధీ సేవలు, నాయకత్వం, ఆశయాలు భారతదేశ చరిత్రలో చిరస్మరణీయం. ఆయన కలలుగన్న ఆధునిక, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం కోసం ప్రజాసేవలో ముందుకు సాగడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి.

## హైదరాబాద్‌లో మరోసారి ఏసీబీ సోదాలు



**నిజం న్యూస్ హైదరాబాద్, ఆగస్టు 20:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో మాజీ మహేశ్వరం ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో తనిఖీలు శ్రీనివాస్ రెడ్డితో సంబంధం ఉన్న మరో 15 ప్రాంతాల్లో ఏకకాలంలో ఏసీబీ సోదాలు ప్రస్తుతం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి

## హైకోర్టు స్టే కంటే ముందే విడుదలైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రాతిపదికన గుర్తించి, కోర్టుకు పూర్తి వివరాలు

సమర్పించి లబ్దిదారులకు అందజేయాలి: మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్...



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 20:** తెలంగాణలో పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు లక్షలాది మంది పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు కొండంత అండగా నిలిచాయని, అలాంటి పథకాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. గతంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులు ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరిగే భాద లేకుండా వాళ్ళ ఇళ్ళకి వెల్లి చెక్కులను అందజేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉందని, పెళ్లిళ్లు ముగిసి సంవత్సరం , రెండు సంవత్సరాలు గడుస్తున్నా, ఇప్పటికే మంజూరైన చెక్కులు చేతికి రాక పేద కుటుంబాలు ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్టే రావడానికి రెండు నెలల ముందే మంజూరైన చెక్కులు కాబట్టి, వీటిని ప్రత్యేక ప్రాతిపదికన పరిగణించి కోర్టుకు పూర్తి వివరాలు సమర్పించి లబ్ధిదారులకు వెంటనే అందజేసేలా ప్రభుత్వం చొరవ చూపాలని స్పష్టం చేశారు. హైకోర్టు స్టే ఆదేశాలు రాకముందే రెవెన్యూ శాఖ నుంచి మంజూరై, సంతకాలు పూర్తయిన చెక్కులను కూడా లబ్ధిదారులకు ఇవ్వకుండా నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. చెక్కులు సకాలంలో అందించి ఉంటే పేద కుటుంబాలకు ఎంతో మేలు జరిగేదని, ఇప్పుడు కోర్టు స్టే పేరుతో ఆ చెక్కులు నిలిచిపోయి లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం త్వరితగతిన స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో భాదితుల తరుపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## కబ్జా చేయలేదు జీపీఏ హోల్డర్ వద్దే కొనుగోలు చేశాం

కాలనీ అసోసియేషన్‌కు గ్రామ పెద్దల సమక్షంలో లిఖితపూర్వకంగా ఇచ్చాం..

మా కుటుంబానికి ఏదైనా జరిగితే నలుగురు వ్యక్తులదే బాధ్యత

తిరుమల మేడోస్ కాలనీవాసులు మేడిశెట్టి వెంకట్,శ్రీనివాస్ గుప్తా



**నిజం న్యూస్ ప్రతినిధి, మేడిపల్లి,ఆగస్ట్20 :** తాము జీపీఏ హోల్డర్ వద్ద చట్టబద్ధంగా స్థలం కొనుగోలు చేశామని, ఎలాంటి కబ్జాకు పాల్పడలేదని మేడిశెట్టి వెంకట్,శ్రీనివాస్ గుప్తా తెలిపారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని తిరుమల మెడోస్ కాలనీలోని స్థల వివాదంపై వారు గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాము స్థలాన్ని జీపీఏ హోల్డర్ వద్ద కొనుగోలు చేశామని,తమకు ఎలాంటి అక్రమ కబ్జాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై కాలనీవాసులతో నెలకొన్న వివాదానికి పరిష్కారం కోసం గ్రామ పెద్దల సమక్షంలో కాలనీ అసోసియేషన్‌కు ఈ నెల 6న లిఖితపూర్వకంగా హామీ ఇచ్చామని తెలిపారు. తమకు సంబంధం లేని మిగతా ఫ్లాట్లలో కూడా మాకు సంబంధం ఉందని కొందరు కాలనీవాసులు వెంకటస్వామి,కృష్ణమూర్తి,శ్రీనివాస్,తమను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా తమకు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడుతూ తమ కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని కోరారు. మేము చట్టబద్ధంగా కొనుగోలు చేశాం. కబ్జా చేయలేదు. సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పెద్దల సమక్షంలో 300 గజాల స్థలాన్ని కాలనీ అసోసియేషన్‌కు ఇచ్చేందుకు లిఖితపూర్వకంగా హామీ ఇచ్చామని తెలిపారు. అయినా మాపై ఆరోపణలు చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని వారు పేర్కొన్నారు. తమ కుటుంబానికి ఏదైనా జరిగితే నలుగురు వ్యక్తులదే బాధ్యత అని వారు ఆరోపించారు. ఒరిజినల్ డాక్యుమెంట్లు కూడా పెద్ద మనుషుల వద్దనే ఉన్నాయని మేడిశెట్టి వెంకట్, శ్రీనివాస్ గుప్తా వెల్లడించారు. ఆ స్థలాన్ని కాలనీ సంఘానికి లేదా గూడికి ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అయినా తమపై ఆరోపణలు చేస్తూ చేస్తున్నారు. తమ మానభంగాలు,మర్డర్లు చేయలేదని, ఉరి శిక్ష వేస్తారా? వారు ప్రశ్నించారు. కాలనిలో ఎన్నో లేఅవుట్లు ఉన్నాయని ఏది నిజమైన లేఅవుటు అని సర్కిల్ అధికారులు విచారణ జరపి తెల్చాలన్నారు.

## జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ పరీక్షల రద్దు నిర్ణయంపై హైకోర్టు స్టే

**నిజం న్యూస్ హైదరాబాద్, ఆగస్టు 20:** పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ విద్యార్థుల భారీ ఆందోళనల నేపథ్యంలో, ఝార్ఖండ్ ప్రభుత్వం జీూజ-జ+ూ సహా దాదాపు 44 రిక్రూట్‌మెంట్ పరీక్షల ఫలితాలు, నియామక ప్రక్రియను రద్దు చేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ నిర్ణయం వల్ల ఇప్పటికే ఎంపికై, ఉద్యోగాల్లో చేరిన అభ్యర్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వ రద్దు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పలువురు బాధిత అభ్యర్థులు ఝార్ఖండ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ దీపక్ రోషన్ ధర్మాసనం... ప్రభుత్వ నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తూ అభ్యర్థులకు ఊరటనిచ్చేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై తదుపరి విచారణ కొనసాగనుంది.

# ఆయుధాలతో దోపిడీ

# కెపిహెచ్బి పోలీసులకు చిక్కిన నిందితుడు

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 20:** ట్రాన్స్జెండర్ వ్యక్తులపై ఆయుధాలతో దాడి చేసి దోపిడీ చేసిన ఘటనకు సంబంధించి కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్లో నమోదైన జతీ.చీశీ.1047/2026 ఖ/o 310(2) దీచీూ కేసులో ఒక నిందితుడిని కేపీహెచ్బీ పోలీసులు అరెస్టు చేశారు. 15/16.08.2026 మధ్యరాత్రి, కారు మరియు ఆటోలో వచ్చిన నిందితుల ముఠా ఒక ట్రాన్స్జెండర్ వ్యక్తిని అడ్డగించి, కత్తితో బెదిరించి, ఆమె వద్దనున్న ఐఫోన్ మరియు బంగారు చెవి కమ్మలను దోచుకున్నట్లు ఆరోపణ. అనంతరం అదే ముఠా కేపీహెచ్బీ 4వ ఫేజ్లోని ఒక ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించి, ఇంట్లో ఉన్నవారిని బెదిరించి, దాడి చేసి, మొబైల్ ఫోన్లు మరియు బంగారు చెవి కమ్మలను దోచుకొని పరారైంది.




**నిందితుడి అరెస్టు -- సొత్తు స్వాధీనం**

సీసీటీవీ ఫుటేజ్ మరియు సాంకేతిక ఆధారాలను పరిశీలించిన కేపీహెచ్బీ పోలీసులు కింది నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు:

ూ-3 షేక్ షరీఫ్, వయస్సు 18 సంవత్సరాలు, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: వాంబే కాలనీ, శివానగర్, జగద్గిరిగుట్ట.

నిందితుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా, స్వతంత్ర పంచసాక్షుల సమక్షంలో అతని నివాసంలో రహస్యంగా దాచిన ప్రదేశం నుంచి కింది సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు:

1. ఒక యాపిల్ ఐఫోన్;
2. సుమారు 5 గ్రాముల బరువున్న ఒక జత బంగారు చెవి కమ్మలు.

ఈ నిందితుడికి గతంలో దోపిడీ మరియు హింసాత్మక నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు అనుమానం ఉంది. అతని పూర్వ నేరచరిత్రను పరిశీలిస్తున్నారు. పరారీలో ఉన్న మిగతా నిందితులను పట్టుకోవడానికి, మిగిలిన సొత్తు, ఆయుధాలు మరియు నేరానికి ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

ప్రజలకు పోలీసుల సూచనలు

కొన్ని ముఠాలు మహిళలు లేదా సెక్స్ వర్కర్లను ఏర్పాటు చేస్తామని చెప్పి వ్యక్తులను లాడ్జీలు, ఖా గదులు లేదా నిర్మానుష్య ప్రాంతాలకు పిలిపించి, అనంతరం బెదిరించి, దాడి చేసి లేదా బ్లాక్మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసే అవకాశం ఉంది.

కాబట్టి ప్రజలు కింది జాగ్రత్తలు పాటించాలి:

చట్టవిరుద్ధ లైంగిక సేవలు ఏర్పాటు చేస్తామని చెప్పే వ్యక్తులను సంప్రదించవద్దు.

బెదిరింపులకు భయపడి నగదు ఇవ్వడం లేదా ఆన్లైన్లో డబ్బులు బదిలీ చేయడం చేయవద్దు.

బెదిరింపు కాల్స్, చాటింగ్, ఖు× వివరాలు మరియు వాహన నంబర్లను ఆధారాలుగా భద్రపరచాలి.

ఇలాంటి ఘటనలు జరిగితే వెంటనే డయల్-112కు కాల్ చేయాలి. చట్టప్రకారం ఫిర్యాదుదారుల గోప్యతను కాపాడేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటారు.

రాత్రి సమయంలో అధీకృత యాప్ ఆధారిత ఆటోలు లేదా క్యాబ్లను వినియోగించాలి. వాహన నంబర్ను పరిశీలించి కుటుంబ సభ్యులకు పంపాలి.

అనుమానాస్పదంగా తిరుగుతున్న లేదా గుర్తుతెలియని వ్యక్తులు ఉన్న ఆటోల్లో ఎక్కవద్దు.

రోడ్డుపై నడుస్తూ మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు. ఫోన్ను చేతిలో లేదా చొక్కా పై జేబులో కాకుండా భద్రమైన కింది లేదా జిప్ ఉన్న జేబులో ఉంచుకోవాలి.

మొబైల్ ఫోన్ ×వీజు× నంబర్ను భద్రపరచాలి. ఫోన్ పోయినా లేదా స్నాచింగ్కు గురైనా జజు×= పోర్టల్లో ఫిర్యాదు చేయాలి.

రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తలుపు తట్టినప్పుడు, వారి గుర్తింపును నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే తలుపు తెరవాలి.

సీసీటీవీ ఫుటేజ్ను భద్రపరచాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

ఆయుధాలతో దాడి లేదా దోపిడీ జరిగినప్పుడు ప్రాణాలకు ప్రమాదం కలిగేలా ప్రతిఘటించకుండా, సురక్షిత ప్రదేశానికి వెళ్లి వెంటనే పోలీసుల సహాయం కోరాలి. సమాజంలోని ప్రతి వర్గానికి రక్షణ కల్పించేందుకు కేపీహెచ్బీ పోలీసులు కట్టుబడి ఉన్నారు. బెదిరింపులు, బలవంతపు వసూళ్లు, దోపిడీలు మరియు దోపిడీ ముఠాల కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. అత్యవసర సహాయం కోసం డయల్-112కు కాల్ చేయండి. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్, సైబరాబాద్

# మళ్లీ చేయి చాపుడేనా?



ఈయేడు కాలం జర జల్దే జేసేటట్టున్నది. ఆయిటి పూనంగ మల్ల రైతులు పత్తిత్తనాలకు, మక్కిత్తనాలకు దుకాణాలల్లకు ఉరుకాలే. కాలానికి ఎనుకకు పోకుండా ముందుబడి ఇత్తనాలు తేవాలంటే జేబుల గవ్వక్కలు ఉండాలే! కానీ, మల్లొచ్చే పంటకు పెట్టుబడి ఎట్ల తేవాల్నో తెలియక తెలంగాణ రైతన్న తండ్లాడుతుండు. కష్ట సమయంలో రైతు పెట్టుబడిసాయం కోసం ప్రభుత్వం మీద ఆశ పెట్టుకుందామన్న ఆడున్నది కేసీఆర్ ప్రభుత్వం కాదాయె. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని నాళ్లు, కరోనా కష్టకాలంలోనూ రైతుబంధు వేసిన్రు. ఆశలు చూపి అందలమెక్కిన రేవంత్రెడ్డి పాలనలో రైతన్నలకు దిక్కుమొక్కు లేకుండాపోయింది. గత రెండుసార్లు ఇచ్చామా అంటే ఇచ్చామన్నట్టు రైతు బంధు సాయం చేశారు. ఈసారి మొత్తానికే మంగళం పాడేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల విషపు కోరల్లో చిక్కుకొని ఉరికొయ్యలకు వేలాడిన తెలంగాణ రైతున్నలు ఎందరో. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అప్పులోనికి సరిపోలేదనే ఆవేదనతో పురుగు మందు డబ్బాలకు బలైన రైతుల దుస్థితిని ఉద్యమ నాయకుడు కేసీఆర్ కండ్లారా చూశారు. అందుకే స్వరాష్ట్రాన్ని సాధించాక రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు.

మొత్తంగా 11 విడతల్లో లక్షల మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.72,910 కోట్లు జమచేశారు. నాడు బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈ పథకంపై అవాకులు, చెవాకులు పేలారు. బడా రైతులకు ఎక్కువగా సాయం అందుతున్నదని విమర్శలు చేసినా.. 90 శాతం (42 లక్షలు) ఉన్న రెండెకరాల్లోపు సన్నకారు రైతులకు జరుగుతున్న మేలు వైపే కేసీఆర్ మొగ్గుచూపారు. కేసీఆర్ రైతు బంధు పథకం రైతుల విషయంలో ముమ్మాటికీ గేమ్ ఛేంజరే. రైతు బంధు పథకం అమలు ద్వారా తెలంగాణల రైతులకు అప్పుల బాధలు తప్పాయని అనేక సర్వేలు, నివేదికలు చెప్పినయి. ఇంకా చెప్పాలంటే ప్రపంచ దేశాల్లో రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన 20 వినూత్న పథకాల్లో మన రైతుబంధు పథకం కూడా ఒకటని ఐక్యరాజ్య సమితి గుర్తించడం గర్వకారణం. పరాయి పాలనలో తెలంగాణ ఎవుసం ఆకలి చావులు, అప్పులు, ఆత్మహత్యలకు నిలయంగా చేసిండ్రనే గదా నాడు కేసీఆర్ పోరాడారు. రాష్ట్రాన్ని సాధించి ఎవుసాన్ని బాగుచేసిన్రు. అప్పులు తెచ్చుకునే కాడి నుంచి అప్పులు ఇచ్చే కాడికి రైతన్నలను చేర్చిన్రు. అట్లాంటి మన తెలంగాణ ఎవుసాన్ని మార్పు పేరుతో కాంగ్రెస్ ఏమార్చింది. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తానని నమ్మబలికి మోసం చేసింది. ఆఖరుకు మాటమార్చి ఇస్తామన్న రూ.12 వేలకు ఎగనామం పెట్టి నయవంచన చేస్తున్నది. గత అర్ధ శతాబ్దానికి పైగా తెలంగాణ వెనుకబాటుకు కారణమైన కాంగ్రెస్ మళ్లా ఇప్పుడు సంక్షోభం వైపునకు నడిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్ర రైతాంగం మళ్లీ అప్పుల మొఖాన చూడాల్సిన పరిస్థితి వచ్చింది. లక్షల రైతు కుటుంబాలకు ధీమాగా మారిన పెట్టుబడి సాయాన్ని స్వార్థ రాజకీయాలకు బలిచేయడం సరికాదు. ఈ సీజన్లోనైనా అదును దాటకముందే పెట్టుబడిసాయం అందించాలె.

# సంపన్న దేశం- నిరుపేద ప్రజలు

భారత్ ఈ ఏడాది ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఐఎంఎఫ్ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న జపాన్ను భారత్ దాటేస్తుందని ఓ నివేదికలో వెల్లడించింది. ఇదిలా ఉండగా నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ ఈ సరికే దాటేసిందని గతవారం ఓ ప్రకటన ఇచ్చేశారు. దీనిపై ఆర్థిక నిపుణులలో ఏకాభిప్రాయం లేదన్నది వేరే సంగతి. మోదీ అనుకూల జాతీయ మీడియాకు ఈ శషభిషలు ఏమీ ఉండవు కదా! దేశం ఓ గొప్ప ఆర్థిక మైలురాయి దాటేసిందని, ఏకంగా జపాన్నే 'ఓడించిందని' టాంటాం వేస్తున్నది. మోదీ 'విజన్-47' అప్పుడే ప్రభావం చూపుతున్నదని చర్చలతో, విశ్లేషణలతో ఆకాశానికెత్తుతున్నది. ఇదంతా పదకొండేండ్ల బీజేపీ పాలన వల్లే సాధ్యమైందంటూ ఊదరగొడుతున్నది. నాలుగో సంఖ్య చెప్తున్నది ఎంత? దాస్తున్నది ఎంత? సగటు భారతీయునికి దీనివల్ల దక్కేదేమిటి? 'మాది ఇంత గొప్ప ఆర్థిక వ్యవస్థ' అని జబ్బలు చరుచుకోవడం వరకు సరే. తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీ వంటి అంశాల్లోకి తొంగిచూస్తే కనిపించే వాస్తవాలు వేరేగా ఉన్నాయి. మన తలసరి జీడీపీ 2,500 డాలర్ల కంటే తక్కువగానే ఉన్నది. అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థల్లో ఇదే కనిష్ఠం కావడం గమనార్హం. అదే శిశు మరణాల రేటులో మాత్రం (24.5 శాతం) ఐదు అగ్రస్థాయి దేశాల్లో శిఖరాగ్రంలో ఉన్నాం.




ఈ మధ్యకాలంలో మోదీనామిక్స్ అనే పదబంధాన్ని కొందరు ఉపయోగిస్తున్నారు. మోదీ హయాంలో అమలైన ఆర్థిక విధానాల సారాంశంగా వారు దీన్ని ఎంచుకొని ఉండవచ్చు. ఇంతకూ ఆ విధానాల రూపురేఖలు ఏమిటనేది పరిశీలిస్తే నిరాశాజనకమైన దృశ్యమే ఆవిష్కృతమవుతుంది. ప్రపంచ కుబేరుల సంఖ్యలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. మరి అంతరాల మాటేమిటి? కుబేరుల సంఖ్యను బట్టి దేశ ప్రజల స్థితిగతులను అంచనా వేయలేం. జీడీపీ తలసరిలో మన ర్యాంకు 144. కొనుగోలు శక్తి అంతరాల్లో 127. మనం ఓడించామని ప్రచారం చేస్తున్న జపాన్లో తలసరి జీడీపీని మనం ఇప్పట్లో అందుకునే అవకాశమే లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన సంపద భారీగా కనిపించవచ్చు. కానీ, తలాపిడికెడు అంటే మాత్రం ఎక్కడా నిలవలేం. సంపన్నులు మరింత సంపన్నులవుతుంటే, పేదలు మరింత పేదలవుతున్నారు. భారతదేశంలో దుర్భర పేదరికం దశాబ్ద కాలంలో 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గిందని తాజాగా ప్రపంచ బ్యాంకు ప్రకటించడాన్ని కూడా కేంద్రప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటున్నది. కానీ, రోజుకు 3 డాలర్ల కనీస ఆదాయం ఆధారంగా ఈ అంచనా వేస్తారనే సంగతి దాచేస్తున్నారు.డాలర్ రూ.80కి అటిటుగా అనుకున్నా రోజుకు 250 రూపాయలతో గౌరవప్రదమైన జీవితం సాధ్యమేనా అనేది ప్రశ్న. శిఖరాగ్రంలో ఉన్న ఒక శాతం సంపన్నుల దగ్గర 40 శాతానికిపైగా దేశ సంపద మూలుగుతున్నది. 10 శాతం దగ్గర అయితే 77 శాతం సంపద ఉన్నది. అట్టడుగుస్థాయిలోని 50 శాతం జనాభా దగ్గర 11 శాతం సంపద మాత్రమే ఉన్నది. సంపద పంపిణీలో దారుణమైన వ్యత్యాసాలు ఇంకా కొనసాగుతుండటం సంబురాలు చేసుకునే విషయమైతే కాదు.

## ఖైత్లాపూర్ డివిజన్ శ్రీహరి నగర్ కాలనీలో రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు -- ఘనంగా నివాళులు అర్పించిన



**కలికోట శంకర్**

గురువారం ఖైత్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీహరి నగర్ కాలనీలో ఖైత్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలికోట శంకర్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి మోయిజ్ తో కలసి భారత రత్న, స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆ మహానాయకుడికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలికోట శంకర్ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ సేవలను ఆదర్శనీయం. "స్వర్గీయ రాజీవ్ గాంధీ మన దేశాన్ని ఆధునిక సాంకేతిక రంగానికి మళ్లించి, నేటి డిజిటల్ భారత్కు పునాది వేసిన మహోన్నత నాయకుడు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, రాజకీయాల్లో యువత భాగస్వామ్యాన్ని పెంచిన ఘనత ఆయనదే. పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణ చేసి, గ్రామాల్లో స్వపరిపాలనకు బాటలు వేశారు. ఆయన ఆశయాలు, చూపిన మార్గం ఈనాటి యువతకు ఎల్లప్పుడూ ఆదర్శనీయం. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగాలి." ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆరిఫ్,సలీమ్,సుల్తాన్,అమేర్,రాజేష్ గౌడ్,కర్క పెంటయ్య,తూము మనోజ్,అక్బర్,చారి,ప్రకాష్ ముదిరాజ్,అల్లు,జహీర్,తబ్రేజ్,జంగీర్,శ్రీకాంత్,కిషన్,నరేందర్,శంకర్,వీరన్నలతో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేపీహెచ్బీలో హాస్టల్ చెకింగ్.. సైబర్ క్రైమ్, డ్రగ్స్పై అవగాహన





**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 20:** కేపీహెచ్బీ కాలనీ రోడ్ నంబర్ 2లో కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ జి. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హాస్టల్ చెకింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ నిర్వాహకులు, విద్యార్థులకు సైబర్ క్రైమ్, డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్కు స్పందించవద్దని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వండి. ప్రజల భద్రతే లక్ష్యం.. నేరాల నివారణే ధ్యేయం!

## మాధాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం -- యువతి మృతి

**నిజం న్యూస్ హైదరాబాద్, ఆగస్టు 20:** 2026 ఆగస్టు 16న మధ్యాహ్నం సుమారు 3:00 గంటల సమయంలో హైదరాబాద్ మాదాపూర్లోని ఇనార్బిట్ మాల్ ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భారతి ముఖి (26) అనే యువతి మృతి చెందింది. ఆమె ఇనార్బిట్ మాల్లోని లైఫ్స్టైల్ స్టోర్లో సేల్స్ గర్ల్గా పనిచేస్తోంది. సంఘటన జరిగిన రోజు భారతి ముఖి తన సహోద్యోగి పూజా అశోక్తో కలిసి ఐటీసీ కోహినూర్ సమీపంలో భోజనం తీసుకురావడానికి వెళ్లింది. అనంతరం ఇనార్బిట్ మాల్ వైపు తిరిగి వస్తుండగా, మాల్ ఎదురుగా రోడ్డు దాటుతున్న సమయంలో ం+-09-+-0666 నంబర్ గల కారు వేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి భారతి ముఖిని ఢీకొట్టింది. ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర రక్తస్రావ గాయం కావడంతో వెంటనే జూబ్లీహిల్స్లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నంబర్ 1238/2026ను దీచీూ సెక్షన్ 106(1) కింద నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో ప్రమాద సమయంలో కారును నడిపిన వ్యక్తిగా లింగమనేని సంజుష్, తండ్రి లింగమనేని రమేష్, వయస్సు 21 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: హైటెక్ సిటీ, మాదాపూర్ను పోలీసులు గుర్తించారు. అదే రోజు అతడిని అదుపులోకి తీసుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షతో పాటు డ్రగ్ పరీక్ష నిర్వహించారు. అలాగే రక్త నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఖీూ)కి పరీక్షల కోసం పంపించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం PME (Post-Mortem Examination) నివేదికతో పాటు ఇతర ఆధారాల సేకరణపై దర్యాప్తు కొనసాగుతోంది.

## మహిళల సమగ్ర అభ్యున్నతే లక్ష్యం

మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి జే లక్ష్మి

మేడిపల్లి మండలం భారత జాతీయ మహిళా సమైక్య 4వ మహాసభ ఘనంగా



**నిజం న్యూస్ ప్రతినిధి,మేడిపల్లి, ఆగస్టు 20 :** మహిళల సమగ్ర అభ్యున్నతే లక్ష్యంగా జాతీయ మహిళా సమైక్య పనిచేస్తుందని మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి జే లక్ష్మి అన్నారు.గురువారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలో పీర్జాదిగూడ డివిజన్ 10వ,భగత్ సింగ్ నగర్ కాలనీలో కె మహాలక్ష్మి అధ్యక్షతన మేడిపల్లి మండలో భారత జాతీయ మహిళా సమైఖ్య నాలుగోవ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి జే లక్ష్మి,అధ్యక్షులు హైమావతి,సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని,మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి అవసరమైన అవకాశాలు కల్పించాలని అన్నారు.మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపులు,వివక్షతలు అరికట్టడంతో పాటు మహిళలకు విద్య, ఉపాధి,ఆర్థిక స్వావలంబన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచాలని,స్వయం సహాయక సంఘాలకు మరింత ప్రోత్సాహం అందించాలని,మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించి ఆర్థికంగా బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి సామాన్య కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరారు.మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,పని ప్రదేశాల్లో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించాలని,మహిళలకు సంబంధించిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని మహాసభ తీర్మానించింది.మహిళలు తమ హక్కుల కోసం ఐక్యంగా నిలబడి, సమాజంలో సమానత్వం, న్యాయం,ఆత్మగౌరవం కోసం పోరాటాలను మరింత బలోపేతం చేయాలని మహాసభ లో పిలుపునిచ్చినారు.

**భారత జాతీయ మహిళా సమాఖ్య మేడిపల్లి మండల నూతన కమిటీ**

**కార్యదర్శి:ఆర్.సరిత**

**అధ్యక్షులు:- కె నర్సమ్మ**

**వర్కింగ్ ప్రెసిడెంట్:-పి ఆండాలు**

**సహాయ కార్యదర్శి:- జి రాజమ్మ**

కార్యవర్గ సభ్యురాలుగా సిహెచ్ మాధవి,కే ప్రమీల, కే మహాలక్ష్మి,ఎస్ జ్యోతి, కౌన్సిల్